VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మార్చి 20 గురువారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 240

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# పేదలవి కాదు..

## పెద్దల ఇళ్లు కూల్చండి

### హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్:** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు


చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

92వేల మార్కుకు చేకున్న తులం బంగారం



**న్యూఢిల్లీ:** దేశీయంగా బంగారం ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా దేశ రాజధాని దిల్లీలో రూ.92 వేల మార్కుకు చేరువైంది. 10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరినట్లు- ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు- పేర్కొంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.91,150 పలుకుతోందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. దిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ.91,250గా ఉండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.91,500 పలుకుతోంది. అటు- అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టు-బడి సాధనంగా భావించి బంగారం పెట్టు-బడులపై మొగ్గు చూపుతున్నారని అబన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమి-టె-డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.



- పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం
- ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహలక్ష్మి పథకం కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

# రాష్ట్ర బడ్జెట్ రూ.3,04,965 కోట్లు

ప్రగతి బాట.. సంక్షేమ పూదోట..ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు, అప్పులు, ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని రూపొందించిన వార్షిక పద్దులో రైతులు, యువత, పేదలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమానికి భారీగా నిధులను కేటాయించింది.



2లో



2లో

# హైకోర్టులో సీఎం రేవంత్, కెటీఆర్‌లకు ఊరట

ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం



**హైదరాబాద్:** ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు.




2లో

## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్



2లో

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం

పొంతన లేని కేటాయింపులతో గారడీ

.6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం

కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



# అబద్ధాలతో నిండిన బడ్జెట్

వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2లో

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది

అంకెలు ఎందుకు ఆగమయ్యాయో చెప్పు

బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్



**హైదరాబాద్:** ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్

మిగతా 2లో

# బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం




**హైదరాబాద్:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా పేర్కొన్న కాంగ్రెస్ నేతలు అధికారంలోకి వచ్చాక చిత్తుకాగితంగా మార్చినట్లు- తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం భారీగా పెరిగినట్లు- బడ్జెట్ లో గొప్పలు చెప్పిన ప్రభుత్వం... అప్పుల వివరాలను కూడా బడ్జెట్ లో పొందుపరిచి ఒక్కో తెలంగాణ పౌరుడిపైనా, చివరకు పుట్టబోయే బిడ్డపైనా ఎంత అప్పు భారం ఉందో వాస్తవాలను వివరిస్తే బాగుండేదని ఆయన వ్యాఖ్యానించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. మహిళలకు నెలనెలా రూ.2,500లు, తులం బంగారం, స్కూటీ- ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గత బడ్జెట్ లోనూ నయాపైసా కేటాయించలేదు. ఈ బడ్జెట్ లోనూ ఆ ప్రస్తావన తీసుకురాకపోవడం దుర్మార్గం. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు నెలనెలా రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇచ్చే అంశంపై బడ్జెట్ లో కేటాయింపులు జరపకపోవడం సిగ్గు చేటు-. ఇక విద్యా భరోసా ప్రస్తావనే లేదు. వృద్దుల పెన్షన్ పెంపును ప్రస్తావించకుండా వారిని గాలికొదిలేసింది. నేటి బడ్జెట్ కేటాయింపులను చూస్తుంటే...కాంగ్రెస్ తిరోగమమన పాలనకు నిలువుటద్దం ఈ బడ్జెట్ అని తేలిపోయింది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న 420కిపైగా హామీల్లో 10 శాతం కూడా అమలయ్యే అవకాశం కన్పించడం లేదన్నారు.

గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి

నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం స్విగ్గీ, జొమాటో, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే గిగ్ వర్కర్స్ కు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని నిర్ణయిస్తే.... తెలంగాణలో గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు- చేసి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకపోవడం సిగ్గు చేటు-. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. అంబేద్కర్ అభయ హస్తం పేరుతో దళితులకు రూ.12 లక్షల చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ... బడ్జెట్ లో కనీసం ఆ ప్రస్తావన కూడా తీసుకురాకపోవడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. ఎన్నికల్లో విద్యకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ నేతలు బడ్జెట్ కేటాయింపులను చూస్తే పొంతనే లేదు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారు. రైతు సంక్షేమ రాజ్యంగా మారుస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నేతలు... రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. 20 లక్షల మందికి పైగా రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదు. అయినప్పటికీ బడ్జెట్ లో ఆ ఊసే ప్రస్తావించకుండా రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది రైతు కుటు-ంబాలను దారుణంగా వంచించింది. కోటి మంది రైతు కూలీలకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం ఇస్తామని హామీనిచ్చిన ప్రభుత్వం.... వాటికి కేటాయింపులు జరపకపోగా సిగ్గు లేకుండా అబద్దాలను వల్లించడం దారణం అన్నారు. ఆదాయ, వ్యయాలను చూస్తుంటే అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం తప్ప మరో మార్గం లేదన్నట్లు-గా కాంగ్రెస్ పాలన మారింది. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

# అబద్దాలతో నిండిన బడ్జెట్



**హైదరాబాద్:** తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ-ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్:** 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..

ఏ రంగానికి ఎంత బడ్జెట్?

రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు

జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు

20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెట్ స్కూల్స్

హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు

ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు

రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.

వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు

రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు

సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం

ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు

త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ

గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి

రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంనియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణంఅనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లురూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీక్రీడలు రూ.465 కోట్లుఅడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లుదేవదాయ శాఖ రూ.190 కోట్లు

హోంశాఖ రూ.10,188 కోట్లు

చేనేత రూ.371 కోట్లు

మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు

పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు

విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు

వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు

మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు

నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లురోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లుపర్యాటక శాఖ రూ.775 కోట్లు

ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు

ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు

బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లుమహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లుపశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లుపౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లువిద్యాశాఖ రూ.23,108 కోట్లు మూడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించింది: భట్టి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని



చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.

. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు.

ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.

# రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

హైదరాబాద్: చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు-

పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ...4లక్షలు,- ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత పక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక

వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాన్స్

కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు.



వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# అందరకీ ఆమోద యోగ్యమైన బడ్జెట్.

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 19**

:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అందరకీ ఆమోద యోగ్యమైనదిగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. తాను సలహాదారుగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ శాఖలకు తగిన ప్రాధాన్యం లభించేలా ప్రయత్నం చేశానన్నారు. మైనార్టీ శాఖకు రూ.3591 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి 40232కోట్లు, ఎస్టీ సంక్షేమానికి 17169 కోట్లు, బీసీ సంక్షేమానికి 11405 కోట్లు, మూడు లక్షల నాలుగు,వేల 965 కోట్లతో అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసే విధంగా తెలంగాణ బడ్జెట్ వ్యవసాయ అనుబంధ రంగానికి పెద్ద పీట వేస్తూ 24439 కోట్లు కేటాయించారని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమానికి 2862 కోట్లు, వైద్య ఆరోగ్య శాఖకు 12,393 కోట్లు, విద్య రంగానికి 28108 కోట్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. వ్యవసాయ రంగానికి నీటిని అందించడానికి నీటిపారుదల శాఖకి 27373 కోట్లు కేటాయించి రైతు పక్షపాతి ప్రభుత్వంగా ముద్ర వేసుకున్నామని తెలిపారు. పట్టణాభివృద్ధి తో పాటు పల్లెల అభివృద్ధికి బడ్జెట్లో పెద్దపీట వేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్లో మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. వారిని కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో పలు పథకాలను ప్రతిపాదించిన రేవంత్ సర్కారు గ్రామీణ మహిళాభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి పథకం, ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రంగాలకే బడ్జెట్లో అధికంగా నిధులు కేటాయించారని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ హామీల అమలుకు దాదాపుగా రూ.56084 వేల కోట్లకు పైగా నిధులు ముఖ్యంగా రైతు భరోసా పథకానికి రూ.18 వేల కోట్లతో కలిపి ఒక్క వ్యవసాయ శాఖకే అత్యధికంగా రూ.43 వేల కోట్లకు పైగా నిధులు, సంక్షేమ శాఖలన్నింటికీ కలిపి రూ.40 వేల కోట్లు, విద్యుత్ శాఖకు రూ.21221 వేల కోట్లు, వైద్యశాఖకు రూ.12393 వేల కోట్లు నిధులు కేటాయించారని పేర్కొన్నారు.



# పోలీస్ కమీషనర్ ని కలిసిన రెడ్ క్రాస్ బృందం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 19:**




పోలీస్ కమీషనర్ సాయి చైతన్యను రెడ్ క్రాస్ చైర్మన్ బుస్స ఆంజనేయులు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ నిజామాబాదు జిల్లా శాఖ సభ్యులు బుధవారం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రెడ్ క్రాస్ చేపడుతున్న సేవ కార్యక్రమాలు వివరించగా, కమిషనర్ కూడా తలసేమియా పిల్లల కోసం త్వరలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు, నిజామాబాదు డివిజన్ చైర్మన్ డా శ్రీశైలం, డా రాజేశ్వర్, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ పాల్గొన్నారు.

# సునీతా విలియమ్స్‌ను నేను అందుకే కలవలేదు..



9 నెలల పాటు అంతరిక్షంలోనే చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లు బుధవారం రోజే సురక్షితంగా తిరిగి భూమ్మీదకు వచ్చారు. అంతరిక్షం నుంచి బయలుదేరిన స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్ కాప్సూల్ బుధవారం రోజు తెల్లవారుజామున ఫ్లోరిడా తీరంలో క్షేమంగా ల్యాండ్ కాగా.. ప్రపంచం అంతా ఊపిరి పీల్చుకుంది. అయితే వీరి రాక కోసం ఎంతగానే కృషి చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం దీనిపై స్పందించలేదు. ముఖ్యంగా వీరిని ఇప్పటి వరకు కలవలేదు. అయితే తాజాగా అందుకు గల కారణాలను వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

9 నెలల పాటు అంతరిక్షంలోనే చిక్కుకున్న వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లు ఎట్టకేలకు తిరిగి భూమ్మీదకు వచ్చారు. సుదీర్ఘ కాలం పాటు అక్కడే ఉన్న వీరు బుధవారం రోజు తెల్లవారు జామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో క్షేమంగా ల్యాండ్ అయ్యారు. వ్యోమగాములు సురక్షితంగా భూమి మీదకు రావడంతో.. ప్రపంచం అంతా ఊపిరి పీల్చుకుంది. అయితే వీరి రాక కోసం ఎంతగానే కృషి చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అయితే దీనిపై ఇప్పటి వరకు స్పందించలేదు.

ముఖ్యంగా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లను కనీసం కలవలేదు. శ్వేత సౌధానికి కూడా ఆహ్వానించ లేదు. అయితే దీనిపై ఆయనకు మీడియా ప్రతినిధి నుంచి ప్రశ్న ఎదురు కాగా.. షాకింగ్ సమాధానం చెప్పారు. తాను వారిని కలవకపోవడానికి, వైట్‌హౌస్‌కు రమ్మని పిలవక పోవడానికి ఓ కారణం ఉందని చెప్పుకొచ్చారు. మరి ఆ కారణం ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లు ఇంతకాలంగా అంతరిక్షంలో ఉన్నారని.. అక్కడ మానవ శారీరక స్థితిలో చాలా మార్పులు చోటు చేసుకుంటాయని ట్రంప్ చెప్పారు. శరీరం తేలికగా కదులుతుందని.. మారుతుందని వివరించారు. అలాగే గురుత్వాకర్షణ శక్తి ఉండదని.. ఆ పరిస్థితుల నుంచి వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుల్ విల్‌మోర్‌లు భూమికి చేరుకున్నారని చెప్పారు. ఇక్కడి వాతావరణానికి మళ్లీ వారు అలవాటు పడడం అంత సులభం కాదని చెబుతూనే.. వారికి కాస్త సమయం ఇవ్వాలని భావించినట్లు చెప్పారు.

**అప్పుడే వారిద్దరినీ ఓవల్ ఆఫీసుకు ఆహ్వానిస్తా..!**

వారికి వైద్య సేవలు చాలా ఉపయోగం అని భావించడం వల్లే తాను ఈరోజు వెళ్లి వారిని కలవలేదని డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అంతేకాకుండా శ్వేత సౌధానికి ఆహ్వానించాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ.. దీన్ని మనసులో పెట్టుకునే పిలవలేదన్నారు.

# ఆత్మవిశ్వాసం ఉంటే అద్భుతాలు సాధిస్తారు.

## - జిల్లా కలెక్టర్ అశీష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, మార్చి 19:**



దివ్యాంగ విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఉంటే జీవితంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా మరియు భారతీయ దివ్యాంగుల పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి దివ్యాంగ విద్యార్థుల కు ఉపకరణాలు పంపిణీ శిబిరాన్ని బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దివ్యాంగు లను వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. 2014 లో ఒక దివ్యంగా విద్యార్థి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాపర్ గా నిల్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జిల్లాలో గుర్తించబడిన 207 మంది దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు. భవిత కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్నటువంటి సహిత విద్య కార్యకలాపాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, అలీమ్ కో ప్రతినిధులు, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు నాగ వేందర్,కృష్ణ చైతన్య, వేణుగోపాల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ పతి , ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ సహిత విద్య రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జర్మనీ కీలక ప్రకటన..

భారత స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో సెషన్లో కూడా లాభాల్లో ముగిశాయి. దీంతో ఇటీవలి వరుస ఒడుదొడుకులకు బ్రేక్ పడినట్లయింది. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. కనిష్ట స్థాయిల నుంచి స్టాక్స్ పుంజుకుంటున్నాయి. దీంతో మార్కెట్లు లాభాల్లో ముగుస్తున్నాయి. అయితే బుధవారం సెషన్లో డిఫెన్స్ స్టాక్స్ దూసుకెళ్లాయి.

అంతర్జాతీయంగా ఒడుదొడుకులు ఉన్నప్పటికీ.. భారత స్టాక్ మార్కెట్ సూచీలు మార్చి 19 సెషన్లో పుంజుకున్నాయి. దీంతో వరుసగా మూడో రోజు కూడా లాభాల్లోనే స్థిరపడ్డాయి. ముఖ్యంగా ఇటీవల అంతర్జాతీయంగా అనిశ్చిత సంకేతాల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు వరుసగా కొన్ని సెషన్లు పడిపోగా.. షేర్లు కనిష్ట స్థాయిలకు పతనమయ్యాయి. అందుకే ఇప్పుడు కనిష్ట ధరల వద్ద కొనుగోళ్లు చేసేందుకు మొగ్గుచూపుతున్నారు. ఫైనాన్షియల్ స్టాక్స్, హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు.. మార్కెట్లకు ఊతమిచ్చాయి. ఐటీ సహా ఎఫ్ఎంసీజీ షేర్లు మరోసారి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

ఇవాళ బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 148 పాయింట్లు పెరగ్గా.. 75,449 వద్ద స్థిరపడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 73 పాయింట్లు పుంజుకొని 22,907 వద్ద సెషన్ ముగించింది.

అయితే ఇక్కడ బుధవారం సెషన్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది డిఫెన్స్ సెక్టార్ స్టాక్స్ గురించి. అవును ఇవి ఒక్కసారిగా ఆశ్చర్యపరిచాయి.

చాలా వరకు రాణించాయి. కొన్ని స్టాక్స్ 10 శాతం, 20 శాతం వరకు పెరగడం విశేషం. ఒకవైపు రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయెల్- హమాస్ వంటి యుద్ధాలు జరుగుతుండటం.. వాణిజ్య యుద్ధ భయాలు పెరిగిపోతుండటం.. అమెరికాతో కెనడా, మెక్సికో, చైనా పోరు వంటి పరిణామాల నేపథ్యంలో తాజాగా జర్మనీ కీలక ప్రకటన చేసింది. సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా.. సైనిక వ్యయం పెంచింది. ఈ మేరకు జర్మన్ చట్టసభ సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు.

ఈ డెవలప్‌మెంట్‌కు తోడు.. దేశీయ మార్కెట్లలో ర్యాలీ రక్షణ రంగం స్టాక్స్ పుంజుకునేందుకు దోహదం చేసిందని నిపుణులు చెబుతున్నారు. గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ షేర్ ధర ఒక్క సెషన్లోనే 20 శాతం పెరిగింది. మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ షేర్ ధర 10 శాతానికిపైగా పెరిగింది. భారత్ డైనమిక్స్ షేర్ 6 శాతానికిపైగా పెరగ్గా.. కొచ్చిన్ షిప్ యార్డ్ షేరు 8 శాతానికిపైగా పెరిగింది. ఇంకా పారస్ డిఫెన్స్ 5 శాతం, హెచ్ఏఎల్ 4.5 శాతం దూసుకెళ్లింది.

16- స్టాక్స్ ఉన్న నిఫ్టీ ఇండియా డిఫెన్స్ ఇండెక్స్ 5 శాతం పెరిగింది. ఒక్క స్టాక్ కూడా ఇందులో నష్టపోకపోవడం గమనార్హం.

వీటితో పాటుగా మిశ్రా ధాతు నిగమ్, డేటా ప్యాట్రన్స్ (ఇండియా), డీసీఎక్స్ సిస్టమ్స్, టెక్నాలజీస్, డైనమేటిక్ టెక్నాలజీస్, అస్త్ర మైక్రోవేవ్, జెన్ టెక్నాలజీస్ ప్రొడక్ట్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, సోలార్ ఇండస్ట్రీస్ ఇవన్నీ కూడా పుంజుకున్న వాటిల్లో ఉన్నాయి.

# ఎక్కడ గ్రాము బంగారం ధర ఎంతుందంటే?



ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో.. అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధి మందగమనం సంకేతాల నేపథ్యంలో.. అంతర్జాతీయ అనిశ్చితి సంకేతాల నేపథ్యంలో బంగారం ధరలు రోజురోజుకూ సరికొత్త గరిష్టాల్ని తాకుతున్న సంగతి తెలిసిందే. దేశీయంగా కూడా గరిష్ట స్థాయిల్లోనే ఉన్నాయి. ప్రస్తుతం దేశంలోని ప్రముఖ జువెల్లరీల్లో బంగారం ధర గ్రాముకు ఎంత ఉందో చూద్దాం.

బంగారం ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సామాన్యులు ఇప్పుడు కొనాలంటేనే భయపడుతున్నారని చెప్పొచ్చు. అంతలా హద్దుఅదుపూ లేకుండా పెరిగిపోతున్నాయి. ఇప్పుడు దేశీయంగా 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరింది. లేటెస్ట్ ట్రేడింగ్ సెషన్లో దీని ధర 10 గ్రాములకు ఏకంగా రూ. 90 వేల మార్కు కూడా దాటేసింది. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాలు ఇలా గోల్డ్ రేట్లు పెరిగేందుకు కారణమవుతోంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న కఠినమైన సుంకాల నిర్ణయాలు బంగారం ధరలు పెరిగేందుకు కారణమైంది. ట్రంప్ మొదట మెక్సికో, కెనడా, చైనాలపై దిగుమతి సుంకాలు ప్రకటించడం తర్వాత.. స్టీల్, అల్యూమినియంపై అన్ని దేశాలపైనా సుంకాల ప్రకటన.. ఆ తర్వాత ప్రతీకార సుంకాలు.. ఇవన్నీ వాణిజ్య యుద్ధ భయాల్ని పెంచాయి. ఇంకా.. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆర్థిక వ్యవస్థ మందగమనం భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే డాలర్ విలువ పడిపోతోంది. ఇలా సంక్లిష్ట, సంక్షోభ పరిస్థితుల్లో ఎప్పుడైనా సురక్షిత పెట్టుబడి సాధనంగా బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. పెట్టుబడిదారులు కూడా బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో రేట్లు భారీగా పెరుగుతూ పోతున్నాయి. ఇదే సమయంలో బంగారం ధరలు పెరుగుతున్న క్రమంలో కొందరు తమ దగ్గర ఉన్న పాత బంగారు ఆభరణాల్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే ఇండియాలో బంగారం విక్రయించాలంటే ఆలోచించాల్సిందే. ఎందుకంటే ఇక్కడ తరుగు ఛార్జీలు, టాక్స్‌లు, ఇతర ఛార్జీలు వర్తిస్తాయి. ఇవన్నీ కోతలు ఉంటాయి. అందుకే.. మీరు కొన్నప్పుడు విలువ ఎంత ఉంది.. ఇప్పుడు ఎంత ఉంది అనేది తెలుసుకోవాల్సి ఉంటుంది.

ఇంటర్నేషనల్ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు చరిత్రలో తొలిసారిగా ఔన్సుకు (31.10 గ్రాములు) ఇటీవల 3 వేల డాలర్ల మార్కు దాటగా.. ఇప్పుడు 3040 డాలర్లు దాటి రికార్డులు సృష్టిస్తోంది. ఇక హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల పసిడి ధరలు వరుసగా రూ. 82,900బీ రూ. 90,440 వద్ద ఉన్నాయి. ఇవి కూడా ఆల్ టైమ్ గరిష్ట ధరలే.

దేశంలోని ప్రముఖ జువెల్లరీల్లో గ్రామ్ గోల్డ్ ధర ఎంత ఉందో చూద్దాం. తనిష్క్‌లో 22 క్యారెట్స్ గోల్డ్ జువెల్లరీ రేటు గ్రాము రూ. 8,350 పలుకుతోంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సహా జోయాలుక్కాస్, లలితా జువెల్లరీల్లో పసిడి ధర గ్రాముకు రూ. 8,290 వద్ద ఉంది. అయితే ఇది వాస్తవ ధర కాదని గుర్తుంచుకోవాలి. దీనిపై మీరు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు.. మేకింగ్ ఛార్జీలు, 3 శాతం జీఎస్టీ, హాల్ మార్క్ ఛార్జీలు వంటివి అదనంగా పడతాయి. అందుకే కొనే ముందు ఇవన్నీ పరిశీలించాల్సి ఉంటుంది. బంగారం తుది ధరను నిర్ణయించేందుకు ఫార్ములా ఉంటుంది.

# ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

### ముక్కలుగా చేసి..డ్రమ్ములో వేసి సిమెంట్ పూత

### యూపిలో వెలుగు చూసిన దారుణ ఘటన



**లక్నో:**తన కూతురు పుట్టిన రోజు వేడుకల కోసం విదేశాల నుంచి ఇంటికి వచ్చిన భర్తను.. తన ప్రియుడితో కలిసి భార్య హత్య చేసి.. ముక్కలుగా చేసి సిమెంట్ వేసి ప్యాక్ చేసింది. ఈ దారుణ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మీరట్‌లోని బ్రహ్మపురి ఇంద్రానగర్ ఫేజ్ 2కి చెందిన సౌరభ్ కుమార్ 2016లో గౌరీపురానికి చెందిన ముస్కాన్ రస్తోగిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే తాను భార్యతో కలిసి ఉండటం కోసం తన మర్చెంట్ నేవీ ఉద్యోగాన్ని వదిలేశాడు సౌరభ్. ఈ విషయం అతని కుటుంబసభ్యులకు నచ్చకపోవడంతో సౌరభ్ తన భార్యతో కలిసి వేరే కాపురం పెట్టాడు. 2019లో వీరికి కూతురు పుట్టింది. అయితే అంతకు ముందే ముస్కాన్‌కి సాహిల్ శుక్లా అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని సౌరభ్‌కు తెలిసింది. దీంతో వీరిద్దరు విడాకుల వరకూ వెళ్లారు. కానీ, కూతురి భవిష్యత్తు గురించి ఆలోచించి సౌరభ్ మళ్లీ 2023లో మర్చెంట్ నేవీ ఉద్యోగంలో చేరాడు. ఈ క్రమంలో అతను దేశం వదలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కూతురి పుట్టిన రోజు కోసం ఫిబ్రవరి 24వ తేదీన సౌరభ్ భారత్‌కు వచ్చాడు. కానీ, అప్పటికే ప్రేమలో చాలా దూరం వెళ్లిన ముస్కాన్, సాహిల్.. సౌరభ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మార్చి 4వ తేదీన ముస్కాన్ సౌరభ్ తినే ఆహారంలో మత్తుమందు కలిపింది. దీంతో అతను గాఢనిద్రలోకి జారుకోగానే సాహిల్ కత్తితో హత్య చేశాడు. ఆ తర్వాత శరీరాన్ని 15 భాగాలుగా నరికి ఓ డ్రమ్ములో వేసి.. సిమెంట్‌తో దాన్ని సీల్ చేశారు. సౌరభ్ గురించి చుట్టు-పక్కల వాళ్లు ప్రశ్నిస్తారని.. తన భర్తతో కలిసి టూర్‌కి వెళ్తున్నట్లు- చెప్పి.. ప్రియుడితో కలిసి వెళ్లింది. అయితే ఎన్నిరోజులైన సౌరభ్ ఫోన్ ఎత్తకపోవడంతో కుటుంబసభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ముస్కాన్, సాహిల్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా.. వాళ్లు చేసిన దారుణాన్ని బయటపెట్టారు. పోలీసులు ఆ డ్రమ్‌లోని సిమెంట్‌ను బద్దలుగొట్టి సౌరభ్ శరీర భాగాలను బయటకు తీసి పోస్ట్ మార్టంకు తరలించారు. ముస్కాన్, సాహిల్‌లను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు

# ఇవాళ అప్పర్ సర్క్యూట్!

స్టాక్ మార్కెట్లలో ఏ స్టాక్ ఎప్పుడు పెరుగుతుందో.. ఏది ఎప్పుడు పడుతుందో ముందుగానే ఊహించడం చాలా కష్టం. కొన్ని చిన్న చిన్న కారణాలతో కూడా పడిపోయేవి ఉంటాయి. కంపెనీ చేసే చిన్న ప్రకటనతో కూడా పుంజుకునేవి ఉంటాయి. కానీ ఒక స్టాక్ మాత్రం వరుస సెషన్లలో లోయర్ సర్క్యూట్లు కొట్టి.. ఇవాళ కూడా లోయర్ సర్క్యూట్లోనే ప్రారంభమై చివరకు అప్పర్ సర్క్యూట్ తాకింది. అయినా ఇది ఈ ఏడాదిలో భారీగా పడిపోవడం గమనార్హం. చాలా వరకు స్టాక్స్.. దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇస్తాయని భావిస్తుంటారు. ఆయా కంపెనీల పనితీరు నుంచి ఫలితాలు, ప్రకటనలు, వ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణలు ఇలా అన్నీ తెలుసుకొని సరైన సమయంలో నిపుణుల సలహాతో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేయాలి. ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కంపెనీపై వచ్చే చిన్న చిన్న ప్రకటనలు కూడా షేర్ ధరలో భారీ మార్పునకు కారణమవుతుంటాయి. అయితే ఇది మాత్రం భారీగా పడిపోయింది. అవును జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్లు ఇవాళ్టితో చూస్తే ఒక దశలో వరుసగా 16 సెషన్లు లోయర్ సర్క్యూట్ కొట్టింది. మార్చి 19 సెషన్ ఆరంభంలో 5 శాతం లోయర్ సర్క్యూట్ కొట్టిన స్టాక్ రూ. 224.90 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయికి చేరింది.

వేగుచుక్క

# బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచింది.

## - అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ.

**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్**



రాష్ట్ర బడ్జెట్ సబ్బండ వర్గాలను నిరాశపరిచిందనీ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ అన్నారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి సంబందించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఉద్దేశించి బుధవారం ధన్ పాల్ సూర్యనారాయణ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. తెలంగాణ సబ్బండా వర్గాలను మోసం చేసే విదంగా అన్ని వర్గాల ప్రజల ఆశలను నిరాశలుగా మర్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే కులానికో కార్పొరేషన్ ఏర్పాటు చేసారు తప్పితే వాటి అభివృద్ధికి గత బడ్జెట్ లో కానీ, ప్రస్తుత బడ్జెట్ లో కానీ చిల్లి గవ్వ కూడా కేటాయింపులు జరగలేదన్నారు. తెలంగాణ స్వరాష్ట్రము కోసం అసువులు బసిన అమరుల కుటుంబాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపెట్టిందని మండిపడ్డారు అమరుల కుటుంబాలకు 25 వేలు, ఉద్యోగం, ఇళ్ళ ఊసే బడ్జెట్ లో లేదని అన్నారు.
ఐటీ అభివృద్ధికి కేవలం 774 కోట్లు, కానీ మైనార్టీల సంక్షేమానికి 3,591 కోట్లు! అభివృద్ధికి బదులుగా మతపరమైన మోజుకే కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తూ యువత భవిష్యత్తుతో ఆటలు ఆడుతుందని మండిపడ్డారు.
బీసీ సంకేమనికి లక్ష కోట్లు అనీ ఎన్నికల ప్రచారం లో ఉదరకొట్టిన కాంగ్రెస్ గత బడ్జెట్ లో 9200 కోట్ల కేటాయించి ఈ బడ్జెట్ లో కేవలం 11 ,400 కోట్లు మాత్రమే కేటాయించారు అన్నారు. బీసీ అభివృద్ధికి తక్కువ నిధులు కేటాయింపు అంటే వారిని అణగదొక్కే ప్రయత్నమే అన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నాం అదనంగా సౌకర్యాలు కల్పిస్తున్నాం అని బడ్జెట్ లో గొప్పలు పలికారు. కానీ వాస్తవం ఏమిటంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయం లో దాదాపు 900 మంది విద్యార్థులు నాసిరకం భోజనం తిని అస్వస్థతకు గురి అయ్యారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం అని బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్దాలు చెప్పారని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంత మంది రైతు కూలీలకు 12 వేలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.మహిళలకు 2500,తులం బంగారం, నిరుద్యోగులకు 4 వేల భృతి సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదన్నారు.

# విద్యాశాఖకు గత ఏడాది కంటే 0.20 శాతం తగ్గింపు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 19:**



**కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15శాతం హామీకి విరుద్ధం.**
**టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ. రమేష్ .**

విద్యాశాఖకు బడ్జెట్ లో గత ఏడాది కంటే 0.20 శాతం తగ్గింపు జరిగిందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న 15శాతం హామీకి విరుద్ధం అని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ. రమేష్ అన్నారు. ఈ సంవత్సరం రూ 304,965 కోట్ల బడ్జెట్లో విద్యకు కేటాయించిందనీ, రూ 23108 కోట్లు (7.57%).
గత సంవత్సరం రూ 274058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించిందన్నారు. రూ 21292 కోట్లు (7.77%)అంకెల్లో రూ 1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ శాతాల్లో చూస్తే గత సంవత్సరం కంటే తగ్గిందనీ పేర్కొన్నారు.విద్యాశాఖ పరిధిలో ఉన్న 26067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతున్నదనీ అన్నారు. గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమేనని, ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు
16 లక్షలు అని అన్నారు. వారిలో అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు మరియు బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవన్నారు.

# విద్యా రంగానికి నిధుల కోతపై పిడిఎస్ యూ ఆగ్రహం.

## - బడ్జెట్ పత్రాల దహనం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 19:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకుండా కేవలం మొక్కుబడిగా 7.5 శాతం నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ పాలిటెక్నిక్ కళాశాలలో పిడిఎస్ యు (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను బుధవారం దహనం చేశారు.
ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అని కేటాయించిన 7.5% నిధులు ఉద్యోగుల జీతాల కు మాత్రమే కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15 శాతం నిధులు కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాం న్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని డప్పులు కొట్టుకునే ప్రభుత్వం, నిధులు లేకుండా అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందని అడిగారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా, పెంచిన కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా, నాణ్యమైన ఆహారాన్ని సంక్షేమ హాస్టల్లో అందించకుండా, విద్యాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం చేయడానికి మాత్రమే ఈ రాష్ట్ర బడ్జెట్ ఉంటుందే గాని విద్యార్థులకు పురోగభివృద్ధి దిశగా ఉండదన్నారు. పేద విద్యార్థులకు అండగా ఉంటాం, పేదలకు అండగా ఉంటాం అంటూ గొప్పలు చెప్పుకోవడమే కాదని ఆచరణలో చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 శాతాన్ని విద్యారంగానికి కేటాయిస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల, తెలంగాణ యూనివర్సిటీలో అగ్రికల్చర్ కోర్సులను, హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులను, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిజామబాద్ జిల్లా విద్యార్థుల, ప్రజల ఆకాంక్షను నెరవేర్చే వైపు జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు,మంత్రులు,పిసిసి అధ్యక్షులు ప్రభుత్వ సలహాదారులు అధికార ప్రతిపక్ష నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాల కేటాయించుకుంటే, అన్ని జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఉంటే, నిజామాబాద్ సంబంధించిన ఎమ్మెల్యేలు మంత్రులు అందరూ ఏం చేస్తున్నారన్నారు.
ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల పిడిఎస్ యు నాయకులు తరుణ్, శ్రీకాంత్, యశ్వంత్, వర్ధన్, చారి, అఖిల్, శివ, భువనేష్, శ్రీమన్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి అన్యాయం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 19:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో విద్యారంగ అభివృద్ధికి కనీసం 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు, రాష్ట్ర బడ్జెట్ మొత్తం (3,04,965 కోట్లు) , విద్యారంగానికి కేవలం 7.57 % (23,108 కోట్లు) మాత్రమే కేటాయించారనీ పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారాపు రాజేశ్వర్ అన్నారు. తెలంగాణ యూనివర్సిటీకి కూడా గత ఏడాది మాదిరిగానే బడ్జెట్ కేటాయించాఅన్నారు. ఈ నిధులు కేవలం జీతభత్యాల కే సరిపోతుంది కానీ విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోదన్నారు. అసెంబ్లీ బడ్జెట్లో నిజామాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజీ ఊసే లేదు, వెంటనే అసెంబ్లీ బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# పాఠశాల విద్య ప్రగతికి పునాది.

## - "స్ఫూర్తిదాయకంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 19:**




పాఠశాల విద్య ప్రతి మనిషి ప్రగతికి బలమైన పునాది అని, ఈ దశలో విద్యార్థులు పరిశ్రమకు, సహనానికి, ఏకాగ్రతకు ఎంత అలవాటు పడితే అంత గొప్ప వాళ్ళగా ఎదుగుతారని సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ అన్నారు. పాఠశాలలో బుధవారం జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏమీ ఎరగని పసిపాపల్లా పాఠశాలలో చేరిన మీరు చదువు, సంస్కారం అనే కవచాలతో సమాజంలో అడుగుపెడతారని ఆయన విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జీవితం గురించి, ఉపాధ్యాయులు చూపించిన అభిమానం గురించి ఉద్వేగంగా మాట్లాడారు. నిర్భయంగా, ప్రశాంతంగా, ఉత్సాహంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు గర్వించేలా ఫలితాలు తీసుకురావాలని ఉపాధ్యాయులందరు విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి సంస్థ పక్షాన విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, డి గోపాల్, మహమ్మద్ జావిద్, స్వరూప, ఘనపురం దేవేందర్, డాక్టర్ గంగాధర్, కృష్ణంరాజు, అనిత, లలిత, శ్రీలత, సుజాత, విద్యాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక వికాసానికి క్రీడలు ప్రధానం.

## - వైస్ ఛాన్సలర్ ఆచార్య టి యాదగిరిరావు





**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, మార్చి 19**

సృజనాత్మక శక్తి పెరుగుదలకు, మానసిక వికాసానికి క్రీడలు ప్రధానం అని టియు వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. యాదగిరిరావు అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో యాన్యువల్ డే 2025 స్పోర్ట్స్ మీట్ ను ఆచార్య టి. యాదగిరిరావు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో బుధవారం ప్రారంభించారు. ఈ క్రీడలు 19 మార్చి నుండి 29 మార్చి వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య. టీ. యాదగిరిరావు మాట్లడుతూ, విద్యార్థినీ విద్యార్థులకు విశ్వ విద్యాలయంలో వాలీబాల్, ఖో ఖో, కబడ్డీ, క్రికెట్, బ్యాట్మెంటన్ క్రీడలు బాలురకు బాలికలకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కళాశాల అధ్యాపకులకు వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. చదువుతోపాటు విద్యార్థి జీవితంలో సృజనాత్మక శక్తి పెరుగుదలకు మానసిక వికాసానికి క్రీడలు
దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన అంతర్గత సృజనాత్మక శక్తిని ప్రదర్శించాలని తెలిపారు. గెలుపు ఓటమిలు సహజమని, సమానమని విద్యార్థులు క్రీడల ద్వారా అలవర్చుకోవాలన్నారు. క్రీడల ద్వారా మంచి స్నేహ సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మామిడాల ప్రవీణ్, డైరెక్టర్ పబ్లిక్ రిలేషన్ ఆఫీస్ డాక్టర్ ఏ. పున్నయ్య, ఈ క్రీడల సమన్వయకర్త డాక్టర్ జి. బాలకిషన్, డాక్టర్ నేత తదితర పీడీలు, కోచ్ లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ సజావుగా సాగేలా కృషి చేయాలి.

**నేటి నుండి అందుబాటులోకి కొనుగోలు కేంద్రాలు.**

**రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకూడదు.**

**సన్నాహక సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.**



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మార్చి19 :**

యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా సంబంధిత అధికారులు, కేంద్రాల నిర్వాహకులు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. రైతులు ఎక్కడ కూడా ఏ దశలోనూ ఇబ్బందులు తలెత్తకుండా నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు. రబీ వరి ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో బుధవారం ఆయా శాఖల అధికారులతో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలు, ఐకెపి సీసీలు, మెప్మా ప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో యాసంగిలో సాధారణానికి మించి అధిక విస్తీర్ణంలో వరి పండించారని, లక్షా 69 వేల హెక్టార్ల పైచిలుకు విస్తీర్ణంలో వరి సాగు చేశారని అన్నారు. మొత్తం 11.85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వస్తాయని అంచనా వేయగా, 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. ఇందులో 6.80 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం, దొడ్డు రకం 2.20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని నిర్ణయించామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈసారి జిల్లాలో 664 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 472 కేంద్రాలు, దొడ్డు ధాన్యం సేకరణకు 192 కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ వివరించారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో అత్యధికంగా 481 కేంద్రాలు, ఐకెపి 107, డీసీఎంఎస్ ద్వారా 68, మెప్మా ఆధ్వర్యంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర పొందేలా క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం 'ఏ' గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 ధర చెల్లించడం జరుగుతుందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ రైతులకు అవసరమైన అన్నిమౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా కేంద్రాల వద్ద తగిన నీడ, నీటి వసతి కల్పించాలన్నారు. సరిపడా సంఖ్యలో తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా తూకం, తరుగు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని, ధాన్యం సేకరణ ముగిసేంత వరకు పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజా గౌడ్, జెడ్పి సిఈఓ సాయాగౌడ్, సివిల్ సప్లయిస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్, మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల "జేఏసీ" దాతృత్వం.

## - గురుకుల పాఠశాల, కళాశాలకు 20 ఫ్యాన్లు అందజేత.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 19:**




విద్యుత్ ఉద్యోగుల "జేఏసీ" దాతృత్వం చాటుకుంది. గురుకుల పాఠశాల, కళాశాలకు 20 ఫ్యాన్లు అందజేశారు. విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో దాస్ నగర్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల పాఠశాలలకు 20 ఫ్యాన్లు అందజేయడం జరిగింది. గదులలో ఫ్యాన్స్ సౌకర్యం లేకపోవడంతో ఈ వేసవి వేడికి తట్టుకోడానికి 20 ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్, 1104 యూనియన్ కంపెనీ ప్రెసిడెంట్ రఘునందన్, జిల్లా కార్యదర్శి పి గంగాధర్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, జేఏసీ నాయకులు బాలేష్ కుమార్, సురేష్ కుమార్, గంగారం నాయక్, నాంపల్లి, మల్లేష్, మన్మోహన్, చంద్రశేఖర్, రాజేందర్, వేణుగోపాల్, నవీన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ స్వప్న, విద్యార్థిని విద్యార్థులు
పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మంచిగా చదువుకొని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్న తాము అండగా నిలబడతామని హామి ఇచ్చారు.